ఈ వారం
శృంగార కథ

# ఎవరి పాలిక?

సి.హెచ్.సుధాకర్



రాత్రి పదవుతోండగా వీధిలో ఆటో ఆగిన చప్పుడయింది. డాబా మీద పడుకొని ఆలోచిస్తున్న కీర్తి చప్పున లేచి పిట్టగోడకు చేరి చూసింది. నాన్న ఆటో లోంచి సరుకులు దింపుతున్నాడు. కీర్తి మనసు బాధగా మూలిగింది. ''అయిపోతుంది అంతా అయిపోతుంది'' అనుకుంది కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా.

''ఛీ! కాలం ఎంత చెడ్డది. నాలుగు రోజుల క్రింద స్వేచ్ఛగా ఆడుతూ పాడుతూ ఎగిరిన సీతాకోకచిలుక తాను. ఇప్పుడు పంజరంలోకి వెళ్ళబోతున్న రామచిలు కని'' గిర్రున తిరిగొచ్చి పక్కమీద వాలిపోయింది. ఆమె కళ్ళు జలపాతాలే అయ్యాయి.

> మళ్ళీనా? జాకెట్ విప్పుతున్న అతడిని అడ్డుకుంటూ అంది. అతను బదులు చెప్పలేదు. 'ఇది నాకు సేఫ్టీ పిరియడ్ కాదు' అంది. అంతే కదా! ఆనక 'పిల్' తీసుకుందువుగాని అన్నాడతను.

కీర్తికి నాలుగు రోజుల క్రితం పెళ్ళిచూపులు జరిగాయి. వచ్చినవాడికి కీర్తినచ్చడం, వెంటనే ముహూర్తాలు వెదకడం నిశ్చితార్థం తేదీలు చూడడం క్షణాలు మీద జరిగిపోయింది. ఇంకో మూడు రోజుల్లో నిశ్చితార్థం జరగబోతుంది. ఒక ముహూర్తం నెలరో జుల్లో, మరో ముహూర్తం వారం రోజుల్లో వున్నాయి. రెంటిలో ఏదో ఒకటి. నిశ్చితార్థం రోజున నిశ్చయ మౌతుంది.

అబ్బాయి పేరు వినయ్. నిజంగా పేరుకి తగినట్టు తమలపాకులా తెల్లగా చక్కగా ఉంటాడు. కీర్తి అంతే, చిదిమి దీపం పెట్టుకోగల అందం. ఇరవయ్యేళ్ళ పొంగిపొరలే యవ్వన ప్రవాహం. నయాపైస కట్నం లేకుండా చేసుకొంటున్నాడు. మంచి ఉద్యోగస్తుడు కూడా. మరి ఇన్ని సౌకర్యాలున్నా కీర్తికి నచ్చకపోవడ మేమిటని ఆరాతీస్తే అబ్బో మనకు చాలా విషయాలు తెలుస్తాయి.

మొదటి విషయం కీర్తికి నాలుగు రోజుల క్రింద పెళ్ళి పట్ల ఎటువంటి అవగాహనా లేదు. చక్కగా డిగ్రీ పూర్తిచేసి ఏదయినా ఉద్యోగం చేయాలన్న ఆలోచన ఉండేది. ఆమెకు ఇంత త్వరగా తన స్వేచ్ఛని జారవిడుకోవడం సుతారమూ ఇష్టం లేదు. ఇక ఆఖరు కారణం అభిషేక్.

అభిషేక్ ఆవిడ ఆరాధ్య దైవం. మూడేళ్ళ క్రింద హఠాత్తుగా పరిచయమై చురకత్తిలా ఆమె గుండెల్ని చీల్చి పీఠం వేసుకుని బైఠాయించిన నవమన్మథుడు. అభిషేక్ కాబోయే యస్.పి. ట్రైనింగ్ పూర్తికాగానే జాబ్‌లో చేరడం కన్నా ముందే నీ మెళ్ళో తాళికడతానని ప్రామిస్ చేసిన పురుషోత్తముడు.

అసలు అభిషేక్ పరిచయ భాగ్యం చాలా చిత్రంగా జరిగింది కీర్తికి. డిగ్రీ మొదటి సంవత్సరంలో మాథ్స్‌లో తాను చాలాపూర్‌నని తెలుసుకొంది. దెబ్బమీద దెబ్బలాగ లెక్చరర్ సైతం మంచివాడు కాదు. ఏం చేబుతున్నాడో వాడికే తెలిసేది కాదు. ఒకరోజు ఇంగ్లీషు మేడంని సలహా అడిగితే ఆవిడ ఒక అడ్రసిచ్చి "వీడు నాకు తమ్ముడవుతాడు వెళ్ళి అడిగి చూడు. మాంచి ఇంటలిజెంట్" అంటూ చెప్పింది.

ఓ సాయంకాలం లిల్లీపూవులా తయారయి అభిషేక్ తలుపుతట్టింది. అతడప్పుడే స్నానం చేశాడేమో ఒళ్ళు తుడుచుకుంటూనే తలుపుతీశాడు. పాలనురుగు లాంటి స్లీవ్‌లెస్ ఫ్రాక్‌లో దోస పలుకు లాంటి బొట్టులో దివినుండి భువికి దిగిన కీర్తిని చూసి ఆశ్చర్యపోయాడు. కీర్తి మనస్తత్వమే అంత, కొత్తవాళ్ళ దగ్గరకి వెళ్ళేటప్పుడు కళ్ళు చెదిరేలా అలంకరించు కొంటుంది.

"మే అయ్ కమిన్ సర్" తీయగా, మరింత తీయగా అంది. "యస్" తమా తేరుకుంటూ దారిచ్చాడు. కీర్తి మేడం రాసిచ్చిన చీటీ ఇచ్చింది. అభిషేక్ ఏదో పాట హమ్‌చేస్తూ చదువుకొన్నాడు. కీర్తి అతన్నే పరీక్షగా చూస్తుంది. అతడి ఒంటిమీద లుంగి, అదీ ఆదరాబాదరగా కట్టుకొన్నది తప్ప మరే ఆచ్ఛాదన లేదు. చక్కగా కండలు తిరిగిన ఒళ్ళు. పాతికేళ్ళు ఉండొచ్చు. మాంచి అందగాడు. కానీ ఛామనఛాయ ఛాతీనిండా గుబురుగా వెంట్రుకలు ఉన్నాయి. అవి సన్నగా మారి బొడ్డు మీదుగా లుంగీలో అదృశ్య మయ్యాయి. ఆ వెంట్రుకలు చూస్తే ఆమెలో వింత కోరికలు కలిగాయి.

"చప్పున లుంగీ జారిపోతేనో" అనుకుంది. ఆ ఆలోచనకే ఒళ్ళంతా గగుర్పొడిచింది. ఒక హెర్క్యులస్ లాంటి మగాడ్ని అంతటి నగ్నంగా చూడడం ఆమెకి అదే ప్రథమం. అతడు చదివిన చీటిని ఉండగా నలిపి మూలగా విసేరేవాడు. తననే నలిపేసినట్లు ఒళ్ళంతా జివ్వుమంది ఆమెకి.

"ఒకే చెబుతాను గానీ మీకు తీరిక ఎపుడుంటుంది."

"మీ తీరిక ముఖ్యంగానీ నాదేముంది" ముగ్ధమోహనంగా నవ్వింది. "సరే రోజూ ఇదే టయిముకి రండి అన్నట్లు ఇవే నా బుక్స్" ఆమె ఒళ్ళోంచి పుస్తకాలు అందుకొంటూ అన్నాడు. అతని వేళ్ళు ఆమె నాభికి తగిలాయి పులకించిపోయింది కీర్తి. మూడుగంటల ట్యూషన్లో ఆమెకి అతడొక జీనియస్‌లా తోచింది. ఎంతో కష్టంగా తోచిన లెక్కలన్నీ దూదిపింజల్లా విడిపోయాయి. తిరిగిస్తుంటే దగ్గరగా తీసుకొని ముద్దుపెట్టుకొంటాడేమో నన్నంత కాంక్ష కలిగింది. కానీ అభిషేక్ చాలా పొలైట్‌గా "రేపు ఇదే టయిముకి రండి" అంటూ సాగనంపాడు.

తిరిగొస్తూ దార్లో చాలా ఆలోచించింది. అభిషేక్ కన్నా అందమైన వాళ్ళని ఎంతమందినో చూసింది తాను. కానీ అభిషేక్ మీద అంత మోజెందుకు కలిగిందో అర్థం కాలేదు. ఆమె కలల్లో తెల్లవార్లూ అభిషేక్ ఆమెని తీరికలేకుండా అనుభవించాడు.

చివరకు ఆమెకో విషయం తెల్సిపోయింది. ఆడయినా మగయినా ఎంతోమందిని అందగాళ్ళని చూస్తాం కానీ వాళ్ళతో ఏకాంతం మనకి దొరకదు గదా! అందుకే దొరికిన వాళ్ళకే చేరువకావడానికి ఆరాట పడ్తాము. పెళ్ళాని అనుభవిస్తూ పక్కింటావిడని ఊహించుకొన్నట్టు.

ట్యూషన్ రెన్నెల్లు గడిచాక ఓ సాయంకాలం అడిగింది కీర్తి. "మీ ఫీజెంతో చెప్పలేదు" అంటూ. నవ్వి ఊరుకొన్నాడు అభిషేక్. ఈ రెన్నెల్లలో ఇద్దరి మధ్య బాగా చనువు పెరిగింది. అతను రోజూ అక్కడా ఇక్కడా వేళ్ళు తగిలిస్తూనే ఉన్నాడు. ఆమె ఆ స్పర్శని ఆప్యాయంగా ఆస్వాదిస్తూనే ఉంది.

"చెప్పండి" గోముగా అంటూ గునిసింది కీర్తి. కీర్తి ఆ రోజు లంగా జాకెట్ మాత్రమే వేసుకొంది. కళ్ళలోకి పొడుచుకు వచ్చినట్టు కనిపిస్తున్న ఆ రొమ్ముల్నే చూస్తూ ఉవ్విళ్ళు మింగుతున్నాడు అభిషేక్. అలా చూసే కంటే కసిగా నొక్కేస్తే బాగుండనిపించింది కీర్తికి. ఆమె భారంగా నిట్టూర్చింది. అంతకన్నా బరువుగా ఎదురొత్తులు నిట్టూర్చాయి.

"మీరిలా చెప్పరు, నే కళ్ళు మూసుకుంటాను మీ నోటివెంట అంకె వినిపించేదాకా తెరవను"



కళ్ళు మూసుకొంది కీర్తి. పెదాలలో నవ్వు అపుకొంటున్న ఛాయలు స్పష్టంగా గోచరిస్తున్నాయి.

అభిషేక్ ఆమెని చప్పున అందుకొని పెదాలు పెదాలతో సీలువేస్తూనే రెండు రొమ్ముల్ని రెండుచేతులతో నొక్కసాగాడు. ఆమె బిత్తరపోయినట్టు నటించి "ఉష్ ఉష్" అంటూ పెనుగులాడింది. కానీ అతను వదల్లేదు. నిజానికి ఆమెకి కావాల్సింది అదే. పూవులా విచ్చుకొని టన్నులకొద్దీ తన మధురాధరాల అమృతాన్ని అందించింది. ఇంకా కోరిక తీరని అతని కొండ చిలువల్లాంటి చేతులు జాకెట్ క్రిందుగా జారి బ్రాలేని ఆ ఎత్తుల్ని తనివితీరా తడుముతున్నాయి. అసహనంగా జారిన ఓ చెయి ఆమె ఒళ్ళోకి జారి బన్ లాంటి ఆమె సొత్తుని ఆప్యాయంగా పిండసాగింది. క్రమేపి ఆమెని అదే సోఫాలో పడుకోబెట్టి తాను ఆమెని ఆక్రమించుకొన్నాడు. ఊపిరాడని కౌగిలిలోంచి ఉక్కిరిబిక్కిరి అవుతూనే అమరసౌఖ్యాలకు ద్వారాలు తెరిచింది. సుమారు ఇరవయి నిమిషాలు సాగిన ఆ పోటాపోటీ సమరంలో ఒకర్నుండి ఒకరు సుఖాన్ని జుర్రుకొన్నారు.

"మీది మరీ ఆత్రం తలుపులన్నా వేయలేదు" అలసిసొలసిన గొంతుతో అంది కీర్తి. అతను గర్వంగా నవ్వాడు. కానీ అక్కడకెవ్వరూ రానని వచ్చినా మొదటిగేటు చప్పుడవుతోందని ఆమెకే తెల్సు. నిజానికి అది మేడమీది గది, అభిషేక్ వాళ్ళదే ఆ ఇల్లంతా. వాళ్ళకి సుల్తాన్ బజార్‌లో ఒక ఇల్లు, ఇక్కడ దిల్ సుఖ్ నగర్‌లో ఒక ఇల్లు ఉన్నాయి. ఈ ఇల్లు డబ్బు సమస్యవల్ల సగంలోనే ఆగిపోయింది. ఐ.పి.యస్. కోసం శ్రద్ధగా చదవాల్సి ఉంటుంది గాబట్టి ఇక్కడ మకాంవేశాడు. అందుకే అతడికి డిస్టర్బ్ అవుతుందేమోనన్న భయంతో ఇక్కడికి ఎవరూరారు.

"మళ్ళీనా?" జాకెట్ విప్పుతున్న అతడిని అడ్డుకొంటూ అంది. అతను బదులు చెప్పలేదు. ఆమెని పూర్తి నగ్నంగా తయారుచేసి, తనూ నగ్నంగా తయారయ్యాడు. తలుపువేసేశాడు.

"వొద్దు" ముదుచుకుపోతూ అంది ముద్దుగా.

"ఏం" అడుగుతూనే ఆమెలోకి ప్రవేశించాడు. ఆమెకి కడుపు నిండిపోయిన ఫీలింగ్ కలిగింది. అతని స్పర్శకి ఒళ్ళొదిలేసి కళ్ళు మూసుకుంది.

"చెప్పు" ఆమెని కదిలిస్తూ అన్నాడు.

"ఇంకా చెప్పి ఏం లాభం" గునుస్తూ అంది గారంగా.

"అయినా చెప్పాలి" ఓ చేత్తో ఓ రొమ్ము నొక్కుతూ, మరోదాన్ని చప్పరిస్తున్నాడు.

"ఇది నాకు సేఫ్టీ పీరియడ్ కాదు" అసలు విషయం చెప్పింది.



## భంగపడ్డ చంకి

అమితాబ్—సంజయ్ దత్—శ్రీదేవిలతో వేస్తున్న 'ఖుదాగవా'లో సంజయ్ దత్ మానుకున్న వెంటనే ఆ పాత్రకి తనని తీసుకుంటారని చంకీపాండే చాలా ఆశపడ్డాడు. తీరాచూస్తే ఆ పాత్ర కాస్తా నాగార్జునకి పోవడంతో చంకీ ఢీలా పడ్డాడు.

"అంతే కదా! అనక 'పిల్'తీసుకొందువుగాని" తర్వాత అతనూ ఏమీ మాట్లాడలేదు. ఆమె నోరు విప్పలేదు. నిజానికి ఆమెకి మొదటిసారి కన్నా రెండోసారే పూర్తి సుఖం వంటబడుతుంది. "మొదటిసారి ఆత్రమెక్కువ రెండోసారి నిదానమెక్కువ" అనుకొంది తీయగా.

కీర్తి సెక్స్ పరిజ్ఞానంలో మంచి దిట్ట. మెన్సెస్ కనిపించిన పదిరోజుల్నుండి పదిహేను రోజుల్లో పురుషుడితో కలిస్తే ప్రెగ్నెన్సీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మిగతా రోజుల్లో ఎన్నిసార్లు కలిసినా ఏమికాదు. అదే విషయం అభిషేక్‌కి చెప్పింది. కానీ అతడు ఖాతరు చెయ్యలేదు. ఫలితంగా ఆమె నెక్స్ట్ మంత్ డాక్టర్ని కన్సల్ట్ చేయక తప్పలేదు. ఆ నెలమాత్రమే కాదు అది మొదలు ప్రతినెలా పిల్ తీసుకొంటూనే ఉంది. ఎందుకంటే అభిషేక్ మోస్ట్ సెల్ఫీ మ్యాన్. ఆమెని ఏ రోజూ వదిలిపెట్టడం లేదు.

ఆలోచనల్లోంచి తేరుకొన్న కీర్తి వాచీ చూసుకొని ఆశ్చర్యపోయింది. తెల్లవారు ఝామున రెండు అవుతుంది. అభిషేక్‌ని చూడక వారం అవుతుంది. ఈ పెళ్ళి చూపులు నిశ్చితార్థం గొడవల్లో ఆమెని ఇల్లు దాటనివ్వడం లేదు కీర్తి అమ్మా, నాన్నలు. నిశ్చితార్థం కాగానే ఒక్కసారి వెళ్ళిరావాలి అనుకుంది. మళ్ళీ అంతలోనే "ఒక్కసారేంటి? పెళ్ళి అయ్యేంతవరకు రోజూ వెళ్ళితీరాలి" అనుకొంది. తన ఇష్టాయిష్టాల ప్రమేయం లేకుండా పశువ్యాయంతో తాళికట్టబోతున్న వినయ్‌కి తగినశాస్తి అదే అని నిశ్చయించుకొంది. అప్పుడే గురువారం వచ్చేసింది. శుక్రవారము ఉదయం పదిగంటలకే నిశ్చితార్థం. అంటే ఇంకో నలభై గంటలు. కీర్తికి గుండె దుఃఖంతో చిక్కబట్టింది. "నా అభీ" పలవరిస్తూ బలవంతంగా కళ్ళు మూసుకుంది. ఎప్పుడు నిద్రపట్టిందో ఆమెకే తెలియదు.

★ ★ ★

"నేనంటే ఇష్టం లేదా కీర్తి?" ఎంతో మృదువుగా అన్నాడు వినయ్. ఆమె గుండె ఝల్లుమంది. అయినా భావం ముఖంలో కనపడనియలేదు. "ఏం ఎందుకలా అడుగుతున్నారు?" నా ప్రవర్తనలో ఏం లోపముంది?" బిత్తరపోతూ అంది కీర్తి. ఆ రోజు గురువారం తెల్లవారు ఝామున జరగాల్సిన నిశ్చితార్థంకి బట్టలు సెలెక్ట్ చేసే నెపంతో కీర్తిని స్కూటర్‌పై షాపింగ్‌కి తీసుకొచ్చాడు. వచ్చేటప్పుడే కీర్తివాళ్ళ అమ్మానాన్నలకి "లేటయితే సినిమా చూస్తాం రాత్రయితే గాబరా పడకండి" అని చెప్పాడు. ప్రస్తుత కాలంలో ఇవన్నీ మామూలే కాబట్టే వాళ్ళూ ఏమీ అన్లేదు. గంటలో షాపింగ్ అయిపోయింది. ఆమెకోసం ఇరవయి వేల బంగారు గొలుసు, పదివేల కంచిపట్టు చీరా, ఓ నైట్‌గౌన్, తన కోసం ఓ సూట్ తీసుకొని హోటల్లో భోంచేసి ఓ హైక్లాస్ హోటల్లో రూమ్ తీసుకొన్నాడు. అప్పుడు ఉదయం పదయింది. కీర్తికి ఇదంతా సరదాగా ఉంది. అభిషేక్ పొందులేక వారం అవుతుంది. ఒళ్ళంతా కాంక్షతో గడ్డకట్టుకుపోయి వినయ్ చేయబోయే దాడికోసం ఎదురుచూస్తుంది.

"సనత్‌నగర్ నుండి చూస్తున్నాను అంటీముట్టనట్టు కూర్చోవడం మాటిమాటికి వెళ్దాం అనడం ఏదడిగినా ముక్తసరిగా జవాబు ఇవ్వడం" అడిగాడు వినయ్.

సనత్‌నగర్‌లోనే కీర్తి వాళ్ళ ఇల్లు. కీర్తి సర్దుకొంది గొంతు సవరించుకొని "నాకసలే మీరు కొత్తవారు. నేను మా అమ్మానాన్నలతో తప్ప కనీసం మా అన్నయ్యతో కూడా ఇలా బయటకి రాలేదు. కొత్తచోటు, కొత్తమనిషి భయం కాదా ఏమిటి?" అమాయకంగా అంటూ రాని కన్నీళ్ళు తుడుచుకుంది. వినయ్ చలించిపోయాడు "ఛ! ఏడవొద్దు, నేనేమన్నా నని" ఆమెని దగ్గరగా పొదవుకొంటూ పెదాలు అందుకొన్నాడు.

"ఛీ! ఎంగిలి ఇలా చేస్తారేంటి? ఇలా అయితే నన్ను మా ఇంటి దగ్గిర దింపేయండి" అంటూ లేచి మంచుంది. వినయ్ గలాగలా నవ్వాడు. ఈసారి ఆమెని మరింత గట్టిగా ఒదుపుగా అందుకొని గాలికూడా దూరని తమకంతో పెదాలు జుర్రేస్తూ పైటపై నుండే స్తనాలు గట్టిగా నొక్కసాగాడు. కీర్తి "ప్చ్‌ప్చ్" అంటూ గింజుకొంటూనే అతన్ని గట్టిగా హత్తుకుంది. క్షణాలు నిమిషాలయి పోతున్నాయి.

"ఎలా ఉంది?" పావుగంట తర్వాత కౌగిలి సడలించి అడిగాడు.

"ఛీ!" అంటూ సిగ్గుగా మోమును చేతుల్లో దాచుకొని అతని ఒళ్ళో వాలిపోయింది.

"ఆ చీరా, జాకెట్, అన్నీ విప్పి నైటీ వేసుకో" బోర్లించిన బిందెల్లాంటి పిరుదులు నొక్కుతూ అన్నాడు.

"ఎందుకేంటి?" అనుమానంగా అంటూ వెల్లకిలా తిరిగింది.

"తర్వాత చెబుతా ముందు విప్పుదూ!" అసహనంగా తనే జాకెట్ విప్పబోయాడు.

ఆమె లేడిలా గెంతి ఓ మూలకి పారిపోయింది.

"ఇదిగో నేనంటే ఇష్టం ఉందా? లేదా?" తిరుగులేని అస్త్రాన్ని ప్రయోగించాననుకొన్నాడు వినయ్. "మీతో మంచి గొడవే వచ్చిపడింది బాబూ!" గునుస్తూ అంది కీర్తి. "త్వరగా" అంటూ మళ్ళీ చెంతజేరి కొంగులాగేశాడు. లోనెక్ జాకెట్లోంచి ముచ్చికలు మినహా అవుపించిపోతూ తెల్లని స్తనాలు అతన్ని వివశున్ని చేశాయి.

"మీరటు తిరగండి నేనే విప్పుకొంటాను" అతని కోసం తప్పదన్నట్లుగా అంది.

అయిదు నిమిషాల తర్వాత అన్ని విప్పేసుకొని నైటీ వేసుకొంది. అతను కీర్తి దగ్గరకెళ్ళి చీరా, లంగా జాకెట్, బ్రా జాగ్రత్తగా హేంగర్‌మీద వేసి బెడ్‌కేసి నడిపించుకొస్తుంటే కీర్తి మూర్తీభవించిన సిగ్గులా నడిచొచ్చింది.

ఎనిమిది గంటల విరామమెరుగని సుఖక్రీడలో ఇద్దరూ ఆరుసార్లు స్వర్గారోహణ చేసి అమృతాన్ని కడవలకొద్దీ తాగారు. సాయంకాలం ఆరవుతోంటే ఆమె గుర్తు చేసింది వెళ్దామంటూ. అప్పుడు ఆమె అతడు పూర్తి నగ్నంగా ఉన్నారు. అతడి మీద ఆమె పడుకొని ఉండడం వల్ల ఘనమైన వక్షోజాలు అతని ఛాతికి పూరిల్లా నొక్కుకుపోయి ఉన్నాయి.

"థాంక్యూ" ఆమె పిరుదుల్ని ఆప్యాయంగా రాస్తూ అన్నాడు వినయ్. ఎందుకన్నట్లు కళ్ళు ఎగరేసింది కీర్తి.

"సూర్యచంద్రాదులకి సైతం కనిపించకుండా దాచుకున్న నీ ఇరవయ్యేళ్ళ కన్యాత్వాన్ని అపురూపమైన సోయగాలని తొలిసారి నాకే సమర్పించినందుకు. నిన్ను పొందిన మొదటి అదృష్టవంతుణ్ని నేనే అయినందుకు" మంద్రంగా అన్నాడు వినయ్.

కీర్తి నవ్వుకొంది "తాను కన్యా?" మూడేళ్ళుగా అభిషేక్ ఏ అందాన్నైతే చివరంటా వేలసార్లు తెరిపిలేకుండా అనుభవించాడో ఆ కీర్తి అపురూపమ యిందా? ఒక సగటు భర్త తన భార్యని పదేళ్ళలో కలిసే స్కోర్‌ని అభిషేక్ తనతో మూడేళ్ళకే అధిగమించాడు. నిజమే కానీ వినయ్ ఆమెని పొందినప్పుడు ఆమె నటించిన బాధా, ప్రదర్శించిన హావభావాలు, జాణ తనానికి ఆస్కార్ అవార్డ్ ప్రదానం చేసినా తక్కువే.

పెళ్ళయిన మూన్నెళ్ళకే భూగోళంలా షేపు తిరిగిన కీర్తి కడుపుని చూసి అమ్మలక్కలు బుగ్గలు నొక్కు కున్నారు. వినయ్ పెళ్ళికి ముందు చేసిన ఘనకార్యం విన్నవించుకొనే సరికి ముసిముసిగా నవ్వుకొన్నారు. ఆమెకి పాప పుట్టిన రోజునే అభిషేక్ యస్.పి.గా జాయినయ్యాడు. అభిషేక్ తరచూ ఆడపేరుతో ఉత్తరాలు రాసి కోరినప్పుడల్లా కీర్తిని రప్పించుకొనేవాడు. కీర్తికి మళ్ళీ బాబు పుట్టాడు. ఇహ పిల్లలు కాకుండా ఆపరేషన్ చేయించుకొంది. పాపకి 'అభినయ' అని బాబుకి 'అభిషేక్' అని పేరు పెట్టుకొంది. ఆ పేర్లు ఇంట్లో అందరికి నచ్చాయి.

అభినయ అయిదో ఏట, అభిషేక్ మూడో ఏట జరిగిన కేశఖండనానికి విచ్చేసిన ఓ దూరపు ముసలి బంధువు ఓ ధర్మ సందేహాన్ని లేవనెత్తింది. "ఒరేయ్ అచ్యుతరామయ్యా! మనింట్లో అంతా మల్లెపూవుల్లా ఉంటే వీళ్ళేంట్రా కారుబొగ్గుల్లా పుట్టారు" అచ్యుత రామయ్య వినయ్ తండ్రి.

"ఎందుకులేరే పిచ్చిదానా మా తాత చెల్లెమ్మ రామలక్ష్మమ్మ తారుబొగ్గులా ఉండేది. ఆ లెక్కన వీళ్ళే నయం, అయినా ఆ ముక్కూ, కళ్ళు, నడక అన్ని రామలక్ష్మమ్మగారివే జాగ్రత్తగా గమనించు" అన్నాడు అచ్యుతరామయ్య.

"ఔనుసుమీ! అచ్చు అదే పోలిక, బాగున్నావా! రామలక్ష్మమ్మ" అభినయని, అభిషేక్‌ని ముద్దాడింది ముసల్ది. అంతా నవ్వారు.

"జెనంటీ జీన్స్ ఒక తరంలో నిద్రించి మరో తరంలో మేల్కొంటాయి. ఫలితంగా తాతపోలిక కొడుక్కు రాకపోయినా ఆ కొకుదు మనమనికి రావొచ్చు" వినయ్ ఫ్రెండ్స్ సైన్స్‌తో ఏకీభవించాడు.

అంతా కల్సి రామలక్ష్మమ్మని గుర్తుచేసుకొని రామలక్ష్మమ్మ పోలికకి ఆనందపడ్డారు.

కీర్తి మాత్రం మనసులో "కాదు, నూటికి నూరుపాళ్ళు నాళ్ళు అభిషేక్ పోలిక" అనుకుంది. ఇప్పటికీ ఆమెకి అభిషేక్ నుండి ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. ఆమె అతడిని తరచూ తనలో ప్రతిష్ఠించు కొంటూనే ఉంది. ●



# అమృతా పెళ్ళి అయ్యిందా?

అమృతాసింగ్ రహస్యంగా పెళ్ళిచేసుకుందని పరిశ్రమలో పుకారు పుట్టింది. ఈమధ్య అమృతాసింగ్ ఎక్కువ కలిసి తిరుగుతున్న సైఫ్ అలీఖాన్‌తో ఆమె రహస్యంగా వివాహం చేసుకుందని అంటున్నారు. అబ్బే అటువంటిదేం లేదు. మా మధ్య ఏమన్నా ఉంటే ఉండవచ్చుకానీ పెళ్ళిబంధం మాత్రం లేదు అంటోంది అమృతా.

## పోతుందా?



"ఒరేయ్ శంకరం! చేసిన పాపం చెబితే పోతుందంటారు? నిజమేనట్రా?" అన్నాడు అప్పారావు దిగులుగా.

"అవున్రా 'అప్పు'! పాశ్చాత్తాపానికి తగ్గ ప్రాశ్చిత్తం కూడా ఎప్పుడూ వుంటుంది గాని, అసలేమైందిరా?"

నందాబద్ధాలాడైనా సరే ఒక పెళ్ళి చేయాలన్నారని ఏ పెళ్ళి జరిపించాం కాని మా పెళ్ళికి ముందు మా ఆవిడ 'క్యారెక్టరు' అంతమంచిది కాదటరా, పారీరా!"

శం: "నా!!!"

బేతిని శ్రీనివాసరావు, కాతేరు.

## సహజనటన



"మీరు ఆ కొత్త నటుడితో పిచ్చివాడి పాత్రని అంత సహజంగా ఎలా రప్పించగలిగారు" ఒక సినీ డైరెక్టర్‌ని అడిగారు విలేఖర్లు.

"అతడు నిజంగానే పిచ్చోడు కాబట్టి పెద్ద కష్టపడలేదు" అని వచ్చిన సమాధానంతో బిత్తర పోయారు విలేఖరులు.

మేలూరి శ్రీనివాస్, మండపేట.